నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

శుక్రవారం 22 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 22, 2023

YADADRI BHUVANAGIRI

పేజీలు : 8
PAGES

# ధాన్యం కొనుగోళ్లు..

# 2,53,434 మెట్రిక్ టన్నులు

గురువారంతో అన్ని కొనుగోలు కేంద్రాలు మూత

ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.542.15 కోట్లు జమ

పక్కా వ్యూహం.. పకడ్బందీ కార్యాచరణతో సాఫీగా ధాన్యం సేకరణ

మధ్య పేజీల్లో..

ముందస్తు ప్లాన్‌తోనే ఇబ్బందుల్లేకుండా కొనుగోళ్లు

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భాస్కర్‌రావు

## జిల్లాలో పూర్తయిన ధాన్యం సేకరణ

ఇంటర్వ్యూ
Interview





జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా ముగిశాయి. మొత్తం 30,192 మంది రైతుల నుంచి ప్రభుత్వం 2,53,434 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ఇప్పటికే 542.15 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసింది. జిల్లావ్యాప్తంగా 293 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా.. గురువారంతో అధికారులు అన్నింటిని మూసివేశారు. పక్కా వ్యూహం, పకడ్బందీ కార్యాచరణతో ధాన్యం కొనుగోళ్లు సాఫీగా చేపట్టామని, క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భాస్కర్‌రావు తెలిపారు. ఫలితంగా వేగంగా, సమస్యల్లేకుండా ధాన్యం సేకరణ సాధ్యమైందని 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

*– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ)*

# పక్కాగా హాజరు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బయోమెట్రిక్‌తో అటెండెన్స్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 30 కాలేజీల్లో అమలు

విజయవంతంగా కొనసాగుతున్న ప్రక్రియ

హాజరు నమోదు చేసుకుంటున్న 675మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది

4లో..



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది సమయపాలన, హాజరు శాతం పెంచడమే లక్ష్యంగా బయోమెట్రిక్ విధానానికి విద్యాశాఖ చర్యలు తీసుకున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ ఏడాది ఫిబ్రవరి 1నుంచి ఈ విధానం అమలు చేస్తుండగా, విజయవంతంగా కొనసాగుతున్నది. నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 30 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 675 మంది బోధన, బోధనేతర సిబ్బంది నిత్యం బయోమెట్రిక్‌లో హాజరు వేస్తున్నారు. దీంతో అధ్యాపకులు, సిబ్బంది సమయ పాలన పాటింపు, హాజరు శాతం పెరిగింది.

*– రామగిరి, డిసెంబర్ 21*

# పంటకు పెట్టుబడేది?



## రైతుబంధు కోసం ఎదురుచూపు

యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కోసం అన్నదాతల పడిగాపులు

నల్లగొండ జిల్లాలో 5.42 లక్షల మంది రైతులు.. రావాల్సినది రూ.624 కోట్లు

ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి రూ.26.94 కోట్లు మాత్రమే..

గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. నల్లగొండ జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతులకు అందాయి.

*– నల్లగొండ, డిసెంబర్ 21*

మధ్య పేజీల్లో..





# మళ్లీ కరోనా..

# కాస్త జాగ్రత్త!

ప్రమాదకరంగా మూడో వేరియంట్

కొత్తరకం వైరస్‌తో ఊపిరితిత్తులపైనే ప్రభావం

అప్రమత్తమైన వైద్యారోగ్యశాఖ..

ఆర్‌టీపీసీఆర్ కిట్లు, మాస్క్‌లు, శానిటైజర్లపై దృష్టి

జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

5లో..



ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ మళ్లీ విజృంభిస్తున్నది. రెండు వేరియంట్లకు మించి ప్రమాదకరంగా మూడో వేరియంట్ వస్తున్నది. తాజాగా కేరళలో జేఎన్–1 బీఏ 2.86 ఉపరకం పేరుతో కరోనా వేగంగా వ్యాప్తి చెందుతున్నది. అసలే శీతాకాలం కావడంతో మూడో వేరియంట్ ప్రధానంగా ఊపిరితిత్తులపైనే ప్రభావం చూపిస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ఈ వేరియంట్‌తో ప్రజలు ఇబ్బంది పడకుండా మందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. గత రెండు వేరియంట్లతో నల్లగొండ జిల్లాలో 1,107 మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది ఆస్పత్రుల పాలయ్యారు. ఈ సీజన్‌లో అయ్యప్ప మాలలు, క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండుగ, వివిధ రకాల జాతరలు రానుండడంతో వైరస్ మరింత విస్తరించే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించడంతోపాటు శానిటైజర్లు వాడాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆర్‌టీపీసీఆర్ పరీక్షలు చేసేందుకు కిట్లతోపాటు శానిటైజర్లు, మాస్కులు అందుబాటులో ఉంచేలా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది.

*– నీలగిరి, డిసెంబర్ 21*



భువనగిరి పెద్ద చెరువులో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి అభిషేకం

# వైభవంగా పంబా ఆరట్టు

భువనగిరి పట్టణంలోని శబరీనగర్‌లో గల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో పల్లివేట, పంబా ఆరట్టును గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలోని వీధుల గుండా గుర్రపు బండిపై ఊరేగించారు. డప్పు వాయిద్యాలు, ప్రత్యేక కోలాటాల నడుమ సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. పెద్ద చెరువులో అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి అభిషేకం చేశారు.

3లో..

*– భువనగిరి అర్బన్, డిసెంబర్ 21*